

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

ఆదివారం, మార్చి 29, 2026 | పేజీలు: 7


# రాజీ మార్గమే... రాజ మార్గం!

**-లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం**

**-జిల్లా న్యాయమూర్తి డి.రమాకాంత్**

**-జిల్లా వ్యాప్తంగా 17,688 కేసులు పరిష్కారం**



**నాగర్ కర్నూల్ : మార్చ్ 28 (ప్రజా జ్యోతి)** రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్ అన్నారు.రాష్ట్రహైకోర్టు ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికారసంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్,చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.రమాకాంత్ హాజరయ్యారు.ఈ సందర్బంగాన్యాయ మూర్తి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్అదాలత్ నిర్వహించడం జరిగిందని అన్నారు.నేటిలోక్ అదాలత్ లో భూతగాదా కేసులు,రాజీచేసుకోదగిన

- మిగతా 2లో..

### శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని

# ఏర్పాట్లు పూర్తి చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి28:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో వచ్చే నెల ఏప్రిల్ 1 నుంచి 4 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) జాతర బ్రహ్మోత్సవాలకు అధికారులు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో గల బావోజీ ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కడ ప్రత్యేక అధికారి

- మిగతా 2లో..

### రైతులు లాభదాయక పంటల సాగుపై

# దృష్టి పెట్టాలి

## నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : మార్చ్ 28ప్రజా జ్యోతి** అధిక సాంద్రత కలిగి పత్తి సాగు చేస్తే రైతులకు మేలైన దిగుబడి తోపాటు పంట లాభదాయకంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.శనివారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అధిక సాంద్రత పత్తి పంట సాగు పై కిసాన్ మేళా,పంట ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ లాభదాయక పంటల సాగుపై రైతుల దృష్టి సారించాలని రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో వేసిన పంటలే వేయకుండా పంట మార్పిడి చేయాలన్నారు.

- మిగతా 2లో..

### జాతీయ లోక్ అదాలత్

# విజయవంతం

**- వేగవంతమైన న్యాయం కోసం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- పెండింగ్ కేసుల పరిష్కారానికి ఉత్తమ వేదిక : హైకోర్టు న్యాయమూర్తులు**



# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**మహబూబ్‌నగర్, మార్చి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పి. సామ్ కోషి, న్యాయమూర్తి ఎన్.వి. శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పి. సామ్ కోషి మాట్లాడుతూ 'లోక్' మరియు 'అదాలత్' అనే పదాల కలయికతో ఏర్పడిన ఈ వ్యవస్థ ప్రజల న్యాయస్థానంగా పిలువబడుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులు, మోటార్ ప్రమాద క్లెయిమ్‌లు, బ్యాంకు రుణాలు, చెక్కు బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు వంటి అనేక కేసులను వేగంగా, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని వివరించారు.

లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పులు చట్టబద్ధమైనవని, అవి సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, ఒకసారి పరిష్కారం అయిన కేసులపై అప్పీల్‌కు అవకాశం ఉండదని పేర్కొన్నారు. అందువల్ల ఇరుపక్షాలు ముందుగానే చర్చించి అంగీకారంతో ముందుకు రావాలని సూచించారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా మూడు నెలలకొకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది లోక్ అదాలత్‌లో 2200 కేసులు పరిష్కారం అయినట్లు వెల్లడించారు. లోక్ అదాలత్‌లో ఎవరూ ఓడినవారు, గెలిచినవారు కాకుండా పరస్పర అంగీకారంతో సమస్యలు ముగుస్తాయని అన్నారు. ఎన్.వి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు వేగవంతమైన, తక్కువ ఖర్చుతో న్యాయం అందించడం అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో న్యాయం అందుబాటులోకి తీసుకురావడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. చిన్నచిన్న వివాదాలను కోర్టు వెలుపలే పరిష్కరించుకోవడం ద్వారా సామాజిక సామరస్యాన్ని పెంపొందించవచ్చని సూచించారు.

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్. ప్రేమలత మాట్లాడుతూ జిల్లాలో 2033 కేసులను లోక్ అదాలత్ కోసం గుర్తించామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో 7 బెంచీలు, జడ్చర్లలో 2 బెంచీలు ఏర్పాటు చేసి కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి. హెచ్ పంచాక్షరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంత రెడ్డి, న్యాయవాదులు, న్యాయాధికారులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్‌నగర్‌కు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్. ప్రేమలత, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆర్‌డబి అతిథి గృహం వద్ద పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు

## శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

వెంకట్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణింద్ర రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు కలెక్టర్, కడ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ ఆలయంలో (బావోజీ )గురు లోక్ మాసంద్ ప్రభు కు ప్రత్యేక పూజలు చేశారు. పక్కనే ఉన్న కాళి మాత ఆలయంలోనూ పూజలు నిర్వహించారు. జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా

ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు ఆర్డీవో రామచందర్ నాయక్ ప్రత్యేక అధికారిగా పర్యవేక్షణ చేస్తారని ఆయన తెలిపారు. దేవాదాయ శాఖ పరంగా ఏం ఏర్పాట్లు చేశారని కలెక్టర్ ప్రశ్నించగా రథానికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని, జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం 12 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేసినట్లు, గతేడాది మాదిరిగానే ఈ సారి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మదనేశ్వర్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు. మిషన్ భగీరథ పరంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కల్పించామని, అలాగే భక్తుల కోసం 75 మరుగు దొడ్లు, స్నానపు గదులను ఏర్పాటు చేసినట్లు మిషన్ భగీరథ ఈఈ రంగారావు తెలిపారు. శానిటేషన్ పరంగా దాదాపు 480 మందితో 12 క్లస్టర్ గా తాగునీటి, పారిశుద్ధ్య పనులు చేస్తారని, మూడు సిఫ్టులలో వంద మంది చొప్పున 17 ట్రాలీలతో కార్మికుల సేవలు అందుబాటులో ఉంటాయని డీపీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. జాతర నాలుగు రోజులు తిమ్మారెడ్డి పల్లి లో సెల్ ఫోన్ లకు సిగ్నల్స్ ఉండవని, తమకు పోలీసు శాఖ నుంచి వాకీ టాకీ లు ఇస్తారని తెలపగా, స్పందించిన కలెక్టర్ ప్రతీక్ జైన్ జియో, ఎయిర్ టెయిల్ ఏజెన్సీ వాళ్ళతో మాట్లాడి జాతర జాతరలో నెట్ వర్క్ ఎక్కువ ఉండేలా చూడాలని ఆర్డీవో రామచందర్ నాయక్ కు సూచించారు. ఒక డాక్టర్, సూపర్ వైజర్, ఏ ఎన్ ఎం, ఆశాలతో మూడు సిఫ్టులలో క గతేడాది ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ఈసారి రెండు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని, అలాగే రెండు మొబైల్ యూనిట్స్ వైద్య సేవలు అందిస్తారని వైద్య శాఖ ప్రోగ్రామ్ అధికారి కలెక్టర్ కు తెలుపగా, వీలైనంత ఎక్కువ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అయితే మందులను నిల్వ చేసేందుకు తమకు ఆలయ ప్రాంగణంలో ఒక గదిని కేటాయించాలని ప్రోగ్రామ్ అధికారి కోరగా వారికి ఒక గదిని కేటాయించాలని కలెక్టర్ దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించారు. అలాగే పాము కాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. జాతరలో ముఖ్యంగా పార్కింగ్ ఏర్పాట్లు చాలా అవసరం అని, జాతరలో పిక్ పాకెటింగ్ జరగకుండా పోలీసులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఇక విద్యుత్ శాఖ పరంగా 50 లక్షలతో ప్రత్యేకంగా జాతర కోసం ఫీడర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ శాఖ ఎస్.ఈ నవీన్ కుమార్ తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల కోసం కోస్గి, నారాయణ పేట ఆర్టీసీ డిపో ల నుంచి 8 బస్సులను నడిపిస్తామని, జాతరలో తమకు రెండు చోట్ల పార్కింగ్ స్థలాలను కేటాయించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య తెలిపారు. బస్ పార్కింగ్ ప్రాంతాల్లోనూ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డీ ఎం కోరగా మొబైల్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేస్తామని డిపివో సుధాకర్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక శాఖ పరంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఫైర్ అధికారి చెప్పారు. జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ సైదులు తెలిపారు. ముఖ్యంగా జాతరలో దొంగతనాలు, ఈవ్ టీజింగ్ జరగకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తిమ్మారెడ్డి పల్లి సర్పంచి జ్ఞానేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..జాతర ముగిసిన తర్వాత ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతమంతా వ్యర్థాలతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని, జాతర ముగిసిన తర్వాత కూడా అంతా శుభ్రం చేయించాలని కోరగా డిపివో సానుకూలంగా స్పందించారు. చివరగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. గతేడాది ఎలా ఏర్పాట్లు చేశారో ఈ సారి అలాగే చేయాలని, గతేడాది జాతర ఉత్సవాలలో జరిగిన లోటు పాట్లను దృష్టిలో ఉంచుకొని ఈ సారి అలా జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సారి జాతర ఉత్సవాలకు తాను కొత్తగా వచ్చాననీ, కానీ ఇక్కడున్న అధికారులంతా చాలా సీనియర్లు అని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర జరిగే ప్రాంతం సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గం పరిధి అని, ప్రోటోకాల్ విషయంలో చాలా జాగ్రత్త వహించాలని, ఎవరు పడితే వారిని అనుమతించవద్దని అయిన పోలీసులకు సూచించారు. ప్రోటోకాల్ పరంగా ముఖ్యమైన వాళ్లు వచ్చినప్పుడు వాళ్ళ దర్శనం విషయంలో భక్తులు అసౌకర్యానికి గురి కావద్దని, సంయమనం పాటించాలని కోరారు. ఇక జాతర జరిగే ప్రాంగణంలో ఎలా పడితే అలా దుకాణాలు ఏర్పాటు చేయకుండా విశాలమైన రహదారి కి స్థలాన్ని వదిలి దుకాణాలు ఏర్పాటు చేయించాలని, రహదారి మార్కింగ్ హద్దు దాటి ఎవరైనా దుకాణాలు ఏర్పాటు చేస్తే వెంటనే వాటిని తొలగింప చేయించాలని పోలీసు అధికారి సైదులు ను ఆయన ఆదేశించారు. అన్నింటికంటే జాతరలో పారిశుద్ధ్యం ముఖ్యమని, ఆరోగ్యంతో జాతరకు వచ్చిన భక్తులు అనారోగ్యంతో తిరిగి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, పీ.ఆర్. ఈ.ఈ అశోక్, తహాసిల్దార్ జయరాములు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రాజీ మార్గమే...రాజ మార్గం!

క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ కేసులు, మోటారు వాహనాల ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు తదితర పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగిందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీల్ లేని తీర్పును పొంది సమయాన్ని , డబ్బును ఆదా చేసుకోవచ్చని, లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలు సుఖ సంతోషాలతో జీవించవచ్చని అన్నారు. అనంతరం నసీం సుల్తానా స్పెషల్ జడ్జ్ ఫర్ పోక్సో కోర్ట్ మాట్లాడుతూ కక్షిదారులు పగలు ప్రతీకారాలు పెంచుకోకుండా ఇరు వర్గాలు రాజీ చేసుకోవడంవల్ల మనుషుల మధ్య సంబంధాలు బలపడతాయిని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా త్వరగా కేసులనుపరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి అవకాశమని అన్నారు. నేటి లోక్ అదాలత్ లో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 17,688 కేసులుపరిష్కారం అయ్యాయని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రావు, కక్షిదారులు, న్యాయవాదులు, పాత్రికేయులుపాల్గొన్నారు.

### రైతులు లాభదాయక పంటల సాగుపై దృష్టి పెట్టాలి

జిల్లాలో రైతులువరి సాగుపైనే ఎక్కువ దృష్టి పెడతారని, దీనివల్ల నాలుగు నెలల్లో వచ్చే ఆదాయం కంటే చాలా తక్కువగా ఉంటుందని రైతులకు తమకున్న వ్యవసాయ క్షేత్రంలో కొంత భాగంలో వరి వేసిమిగతా భాగంలో కూరగాయలు పండించడం, వివిధ రకాల తోటల పెంపకం, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఒకే రకమైన పంట పండించకుండా, పంట మార్పిడితో అధిక సాంద్రత కలిగిన పత్తి సాగు వల్ల ఎకరానికి సుమారు 25 వేల మొక్కలు వస్తాయని, తక్కువ పంట కాలంతో పంట త్వరగా చేతికి వస్తుందనివ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు తెలిపిన ప్రకారం రైతులు లాభదాయకమైన అధిక సాంద్రత కలిగిన పత్తి పంట సాగు చేయాలన్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుపై ఎక్కువ ప్రచారం చేస్తోందని, రైతుకు ఎకరాకు 51 వేల రూపాయలు ఆయిల్ఫామ్ మొక్కలు, డ్రిప్, మెయింటెనెన్స్ ఖర్చు ఫామ్ పౌండ్స్ ఇలా వివిధ రకరకాలుగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు ఈకార్యక్రమంలో పాలెం వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ సుహాసిని, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శైల, డాక్టర్ ఆదిశంకర్, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశం, వ్యవసాయ అధికారిపూర్ణచంద్రారెడ్డి, హార్టికల్చర్ అధికారులు జగన్, లక్ష్మణ్, ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రూపాయి పారదర్శక వినియోగమే లక్ష్యం

**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**- మహబూబ్‌నగర్ కార్పొరేషన్ తొలి బడ్జెట్ ప్రవేశపెట్టిన మేయర్ మమత**

మహబూబ్‌నగర్, మార్చి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగర అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను నగర మేయర్ గుమ్మాల మమత ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్‌గా మారిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కావడంతో దీన్ని సమర్థవంతంగా అమలు చేసి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పేర్కొన్నారు. గతంలో ఉన్న బడ్జెట్ లోటును దశలవారీగా భర్తీ చేయాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధి అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ ఆదాయ వనరులను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, పన్నుల వసూళ్లను పెంపొందించాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తి పన్నుల వసూళు 100 శాతం జరిగితేనే ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వసూలు చేసే ప్రతి రూపాయి పారదర్శకంగా ఖర్చు చేయాలని, క్షేత్రస్థాయిలో దుర్వినియోగం జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థ అవసరమని ఆయన స్పష్టం చేశారు. నిధులను సమర్థవంతంగా వినియోగిస్తే మహబూబ్‌నగర్‌ను రాష్ట్రంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# నాసిరకం పైపులు వేసి కాంట్రాక్టర్లు దగ్గర కమీషన్లు





**కొల్లాపూర్ మార్చి 28 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణంలోని వరిదెల 11 వ వార్డులో పక్కన ఉన్న చెరువుల సుందరీకరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల అయిన అమౌంటు1 కోటి40 లక్షల నిధులు మంజూరు,అట్టి నిధులను ఇండ్ల నుంచి బయటికి వచ్చే నీరు చెరువులోకి పోవడానికి నాసిరకం పైపులు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలను కాంట్రాక్టర్లు కమిషన్లు దండుకోవడం తప్ప ప్రజలకు చేసేదేమీ లేదు, 11వ వార్డు ప్రజలు వాడిన మురికి నీరు పోవడానికి ఇక్కడ నాసిరకం పైపులు వేస్తున్నారని అసహనం వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ 11వ వార్డు ఇంచార్జ్ ఇరగదిండ్ల పరమేష్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వర్షాలు ఎక్కువ పడినప్పుడు వరద ఎక్కువగా వస్తే ఈ పైపులు సరిపోవు గతంలో ఇలాగే జరిగితే తుపానులు ఎక్కువ పడడం వలన వరదలు ఎక్కువ రావడంతో చెరువు కట్టనే పగలగొట్టి నీళ్లను బయటికి పంపారు, అందుకని ఇక్కడ పెద్ద పైపులు వేయాలలి కాలనీ ప్రజలు ప్రభుత్వానికి డిమాండ్, చిన్న పైపులు వేస్తే మళ్లీ చెరువు కట్టను పగలగొట్టి పరిస్థితి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాని కాలనీ ప్రజలు హెచ్చరించారు. సోమశిల కు వెళ్లే దారిలో టూరిజం టూరిస్టులకు రాకపోకలకు ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన ఈరహదారి, ఇక్కడ పక్కన ఉన్న చెరువు కట్ట వర్షాలు ఎక్కువగా పడితే చెరువు కట్ట తెంచుకొని పోయే ప్రమాదం కూడా ఎక్కువగా ఇక్కడ ఉన్నది, ఇక్కడ చెరువుకట్టకు ఉన్న సమస్యలు అన్ని స్థానిక మునిసిపల్ అధికారులకు పాలకవర్గానికి తెలుసు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన1 కోటి 40 లక్షల నిధులను 11వ వార్డు కాలనీ ప్రజలకు సరైన పద్ధతిలో ఖర్చు పెట్టడం లేదని. వార్డు ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పనుల విషయంలో నాణ్యత కలిగిన పనులు జరగాలని లేదంటే,11వ వార్డు ప్రజల తరపున మునిసిపల్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు,కార్యక్రమంలో.భారతీయ జనతా పార్టీ నాయకులుఇరగదిండ్ల పరమేష్. వారితో పాటు వార్డు ప్రజలు ఉన్నారు.

## విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**
విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుల ను కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలం లోని మోమినాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ,అవమానకరంగా అమానుషంగా ప్రవర్తించిన పాఠశాల ఉపాధ్యాయులైన స్వామి అట్లాగే ఆ అదే స్కూల్లో చదువుతున్న మరో మైనర్ విద్యార్థికి వీడియోను పంపించిన గురునాథ్ రెడ్డి టీచర్ ను కూడా సస్పెండ్ చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలలి. ప్రధానోపాధ్యాయుల కు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియకుండా కంప్యూటర్ రూమ్లో సీసీ కెమెరా బిగించి విద్యార్థిని వ్యక్తిగత గోప్యతకు గౌరవానికి భంగం కలిగించేలా కనీసం విద్యార్థిని ముఖాన్ని బ్లర్ చేయకుండా సోషల్ మీడియాలో వైరల్ చేసిన సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుడు గుర్నాథ్ రెడ్డి మరియు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన స్వామిని శాశ్వతంగా విధులు నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

పుట్టినప్పటి నుండి ఎన్నో సామాజిక అవరోధాలను వివక్షతను ఎదుర్కొని ఇప్పుడిప్పుడే బాలికలు చదువుకుంటుంటే మిగతా తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా పాఠశాలలో పని ప్రదేశాలలో బాలికలు మరియు మహిళలు ముఖ్యంగా దళితుల పట్ల నిరంతరంగా దాడులు కొనసాగుతున్నాయని అందుకు ఉదాహరణగా కృష్ణా మండలంలో మాజీ ఎంపీపీ పై అగ్రవర్ణాల దాడి అమ్మిరెడ్డిపల్లిలో దళిత సర్పంచ్ రాములోరి కళ్యాణానికి అనుమతిం చకపోవడం నిదర్శనంగా ఉన్నాయన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చట్టబద్ధ జీవనాన్ని కొనసాగించాల్సిన విద్యావంతులు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడం విచారకరమైనదని నిందితుల పట్ల తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను లేవనెత్తుతామని హెచ్చరించారు.



## కాలువ బ్రిడ్జి కూలి మూడు నెలలు అయినా ఇంకా నిద్రలోనే ఉన్న అధికారులు

అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) 28:
గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన కాలువ.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం మునగాల గ్రామానికి సమీపంలో ఉన్న జూరాల ప్రియదర్శని కుడి కాలువ బ్రిడ్జి కూలిపోయి మూడు నెలలు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై గద్వాల జిల్లా బీఎస్పీ మాజీ అధ్యక్షుడు రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శనివారం కూలిపోయిన బ్రిడ్జి వంతెనను పరిశీలించిన అనంతరం రాంబాబు మాట్లాడుతూ,
ఈ బ్రిడ్జి గత పోయిన సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖున ఈ బ్రిడ్జి కూలిపోవడం జరిగింది.ఈ బ్రిడ్జి వంతెనపై ప్రతిరోజూ గ్రామస్తులు, విద్యార్థులు,రైతులు రాకపోకలు సాగించేవారు.కానీ బ్రిడ్జి కూలిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మూడు నెలలుగా తాత్కాలిక ఏర్పాట్లు కూడా చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజలు పెద్ద చుట్టుప్రక్కల మార్గాలు ఉపయోగించాల్సి వస్తోంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షుడు డిమాండ్ చేస్తున్నారు.రబీ సీజన్ లో మొక్కజొన్న,జొన,మిర్చి పంట ఇతర పంటలు వేసుకోవడానికి రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నది కాబట్టి ఈ బ్రిడ్జి వంతెనపై పై అధికారులు ఎవరైతే ఉన్నారో చర్యలు తీసుకొని పూర్తి చేయాలని కోరుతున్నాం లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తాము అని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల మార్చి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
గద్వాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు.శనివారం గద్వాలలోని విశ్వేశ్వరయ్య, విశ్వభారతి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు,మౌలిక వసతులను పరిశీలించిన ఆయన,కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్‌ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు.ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి,పరీక్ష అనంతరం జవాబు పత్రాలను స్థానిక తపాలా కార్యాలయంలో జమ చేయాలని సూచించారు.అనంతరం కొన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ పరీక్షల అధికారి శ్రీనివాసులు సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతుల పండించిన పంటలను ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి

**కొల్లాపూర్ మార్చి 28 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలములో ఉన్న రైతులకు విజ్ఞప్తి మండలములో ఉన్న ప్రతి రైతు కూడా వారు సాగు చేసిన పంట వివరాలు. మండల వ్యవసాయ అధికారి ఏ.ఈ.ఓ. వద్ద తప్పనిసరిగా ఈ నెల చివరిలోపు నమోదు చేసుకోగలరు. ప్రతి రైతు కూడా వారి పంటను ఆన్లైన్ చేయించుకోవడము వారి బాధ్యతనే. ఏ.ఈ.ఓ. లు క్షేత్ర పరిశీలన చేస్తున్నారు. మీ పొలానికి వచ్చినప్పుడు రైతులు అందుబాటులో లేకపోవచ్చు. ఏ.ఈ.ఓ కి కాల్ చేసి కూడా కరెక్టుగా రైతులు సాగు వివరాలు నమోదు చేసుకోవచ్చు.మీ సర్వే నెంబర్ చెబితే ఏ.ఈ.ఓ గారు నమోదు చేస్తారు.ఏ.ఈ.ఓ.వద్ద నమోదు చేసుకొని వారి పంటను ప్రభుత్వము వారు మద్దతు ధరకు ఆన్లైన్ లో లేకుంటే కొనరు. పంట కొనేటప్పుడు వచ్చి మా పంట ఆన్లైన్ చేయమంటే చేయడానికి రాదు కావున ప్రతి రైతు ఇప్పుడే పంట నమోదు చేసుకోగలరు. మరిన్ని వివరాలకు మీ ఏ.ఈ.ఓ. ని కాంటాక్ట్ అవ్వండి.

## క్రీడాకారున్ని సన్మానించిన శివకుమార్ రెడ్డి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**
కోయిల్ కొండ మండలం లోని గంగ్యా నాయక్ తండా కు చెందిన ముడావత్ శివ అండర్- 14, ఎస్ జి ఎఫ్, సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడు మూడవత్ శివ ను నారాయణ పేట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆ క్రీడాకారుడిని ఘనంగా సన్మానించడం జరిగింది.. క్రీడారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కుంభం శివకుమార్ రెడ్డి క్రీడాకారుడుని ఆయన కోరారు...



# పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు






**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**
పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. నారాయణ పేట మండలంలోని కోట కొండ జెడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పరీక్షా సరళిని పరిశీలించారు. కేంద్రాల్లో కొంత మంది విద్యార్థులు వాచ్ లు ధరించి వస్తున్నారని తెలిసిందని, పరీక్షా కేంద్రాలలోకి వాచ్ లు, ఇతర ఏ ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకు వెళ్ళేందుకు అనుమతి లేదని, సీ.ఎస్. డీ.వో లు, ఇన్విజిలేటర్ల కు సైతం కేంద్రాల్లో సెల్ ఫోన్లు తీసుకు వచ్చేందుకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు కూడా పరీక్షా కేంద్రం బయటే బందోబస్తు నిర్వహించాలన్నారు.అనంతరం శనివారం నాటి పరీక్ష కు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో బాలాజీ, సీ.ఎస్.డీ.వో పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంచాలి : ఎస్ఎఫ్ఐ కమిటీ

**కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ప్రవీణ కు వినతి పత్రం**



**కొల్లాపూర్ మార్చి 28 ప్రజా జ్యోతి**
పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ 2,4,6వ సెమిస్టర్ ఫీజుల గడువును అపరాధ రుసుము లేకుండా పొడిగించాలని ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సీ.ఓ.ఇ. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.ప్రవీణ గారికి వినతి పత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ యూనియన్ కార్యదర్శి బత్తిని రాము.ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఎస్ఐఎఫ్ కార్యదర్శి బత్తిని రాము మాట్లాడుతూ,మార్చి నెలలో అనేక సెలవులు వచ్చాయని దీని కారణంగా సకాలంలో పరీక్ష ఫీజులు చెల్లించ లేకపోయారని, అనేక మంది పేద విద్యార్థులు అపరాధ రుసుము చెల్లించలేని వారు ఉన్నారని,అంతే కాకుండా కొన్ని కళాశాలలు కోర్సు ఫీజు కూడా ఇపుడే చెల్లించలేని విద్యార్థుల మీద ఒత్తిడి పెంచారని వీటి అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మరీ కొన్ని రోజులు పరీక్ష ఫీజుల గడువును పొడిగించాలని వారు కోరారు. ప్రవీణ గారు సానుకూలంగా స్పందించి తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పి. యు. ఉపాధ్యక్షుడు ఉదయ్, సహాయ కార్యదర్శి దత్తు,నాయకులు హరీష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట లోని బాలసదనం మరియు వృద్ధాశ్రమం లను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**
తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం నాడు నారాయణపేట పట్టణంలోని బాల సదనం మరియు వృద్ధాశ్రమం లను నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్దులను ఆశ్రమ నిర్వాహకులు మంచిగా చూసుకోవాలని వారికి మౌలిక సౌకర్యాలు, ఆరోగ్య పరీక్షలు సక్రమంగా చేయించాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. రోజువారీ ఆహార దిన పట్టికను పరిశీలించి, వాటి ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ శుభ్రంగా ఉంచాలన్నారు. తదనంతరము పిల్లలకు మరియు వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. వృద్దుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.



# అంగన్ వాడి పిల్లలకు నాణ్యతమైన భోజనం అందించాలి

## మునిసిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం



**కొల్లాపూర్ మార్చి 28 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న 6 వార్డు కాలనీలో 11.వ.అంగన్వాడి సెంటర్లో అన్న ప్రసన్న కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డిజ్యోతిసత్యం.మాట్లాడుతూ అంగన్ వాడి పిల్లల భవిష్యత్తు కొరకై నాణ్యతమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు,ఎండాకాలంలో పిల్లలకు ఎండలు అధికంగా ఉన్నందువలన పిల్లలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చల్లటి నీళ్లను వారికి అందించాలని చైర్పర్సన్ కోరారు. గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా సరఫరా చేయాలని పిల్లల తల్లిదండ్రులకు సూచనలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పౌష్టిక ఆహారం అందిస్తున్న అంగన్వాడి సెంటర్లకు సరైన పద్ధతిలో పిల్లలకు తల్లిదండ్రులకు సరైన పద్ధతిలో అందించాలని మునిసిపల్ చైర్మన్ మాట్లాడారు.కార్యక్రమంలోపిల్లలతో పాటు తల్లిదండ్రులు ఉన్నారు.

# 7వ వార్డు ప్రజలు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**
వార్డ్ నెంబర్ 7 లో గల తాయమ్మ మందిరం పరిసరాల్లో ఉన్నటువంటి ప్రధాన డ్రైనేజీ కాలువ మరియు మెయిన్ రోడ్ పై ఉన్న కల్వర్ట్ వద్ద పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు. ఈ సందర్భంగా పనులను దగ్గర ఉండి పర్యవేక్షించిన వార్డ్ కౌన్సిలర్ భరత్ మాట్లాడితే చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటావని లేకపోతే అనారోగ్యానికి గురై ప్రమాదం ఉందని కాబట్టి చుట్టుపక్కల ప్రజలందరూ తమరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఒకవేళ ఎలాంటి ఇబ్బంది అయినా తన దృష్టికి తీసుకురావాలని వారు ప్రజలకు సూచించారు, అదేవిదంగా డ్రైనేజ్ మరియు పారిశుద్ధ నిర్వహించడంలో మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ నిరంతరాయంగా డ్రైనేజీ వ్యవస్థ, పారిష్యుద్ధ నిర్వహన పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం స్థానిక గాయత్రి నగర్ మరియు బాబా కాలనీవాసులు పాల్గొన్నారు.



# కస్తూర్బా గాంధీ విద్యాలయాలపై పర్యవేక్షణ ఎక్కడ!!?

- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎస్ఓపై చర్యలు చేపట్టాలి!!
- బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బండా సాయిబాబు

**నాగర్ కర్నూల్ మార్చ్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల పై, సంబంధిత విద్య ఉన్నత అధికారుల పర్యవేక్షణ ఎక్కడ అని బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బండ సాయిబాబు ప్రశ్నించారు. మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పి ఈ టి శుక్రవారం రాత్రి అందాజా ఏడున్నర గంటల ప్రాంతంలో 20 మంది విద్యార్థులకు ఉపరితల గ్రామానికి బస్సులో తీసుకో వెళ్లడం లో మత్లబ్ ఏమిటని కస్తూర్బా విద్యాలయ ఎస్ఓ ను వివరణ కోరగా గ్రామంలోని ఉత్సవాలకు ఓ రాజకీయ నాయకుడు కోరిక మేరకు ఎస్ఓ పర్మిషన్ తో విద్యార్థినీయులకు తీసుకొని వెళ్లడం జరిగిందని, పొంతనలేని సమాధానం దాటవేత్త ధోరణి అవలంబించడం జరిగిందన్నారు. శనివారం ప్రెస్మీట్లో బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బండ సాయిబాబు మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ పర్యవేక్షణ లోపం వల్లే జిల్లా వ్యాప్తంగా కస్తూర్బాలయాల్లో ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయని. జిల్లాలోని ఒక కస్తూర్బా విద్యాలయం ఒక అమ్మాయి ప్రసవం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపిందని, అదేవిధంగా కొన్ని మండలాల కస్తూర్బాలల్లో విద్యార్థులకు వేధింపులు విద్యార్థినీయులకు వేధింపులు జరుగుతున్న జిల్లా డిఇఓ రమేష్




కుమార్ పట్టించుకున్న పాపాన పోలేదని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయని పేర్కొన్నారు. కాగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్న ఎస్ఓపై జిల్లా విద్యాధికారి చర్యలు చేపట్టకపోతే బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ అచ్చంపేట తాలూకా అధ్యక్షులు కాంపల్లి ఆంజనేయులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ మనీష్ తదితరులు పాల్గొన్నారు

# రాజీ మార్గం ద్వారా 5149 కేసుల కొట్టివేత

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ.బోయ శ్రీనివాసులు.**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28( ప్రజా జ్యోతి)**

శనివారం జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నారాయపేట జిల్లా కోర్ట్ ప్రాంగణంలో 5 బెంచులను ఏర్పాటు చేసి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ నారాయణపేట శ్రీ.బోయ శ్రీనివాసులు గారు మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ గారు, జూనియర్ సివిల్ జడ్జి శ్రీ సాయి మనోజ్ గారు, మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ గారు మరియు శ్రీమతి సుష్మిత గారు హాజరై శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ లో అన్ని కోర్టు పరిధిలో 5149 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించమని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. జిల్లాలో 14 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ. 22,99,217=00 ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని ప్రధాన న్యాయమూర్తి గారు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో శ్రీ రఘువీర్ , శ్రీ కె నర్సిములు, శ్రీ కే. సత్యనగరాయణ గౌడ్ , వినోద్ కుమార్, సురేంద్ర చారి న్యాయవాదులు మరియు కక్షిదారులు, కోర్ట్ పోలీసులు పాల్గొన్నారు.

# మాల మాజీ ఎంపీపీ లింగప్ప పై హత్య ప్రయత్నం నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**- జిల్లా అధ్యక్షులు గూడెం శ్రీనివాసులు,**

తేదీ:28/03/2026/(ప్రజాజ్యోతి)

కృష్ణ మండలంలోని చేగుంట గ్రామం లోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాల మాజీ ఎంపీపీ లింగప్ప పై హత్యాప్రయత్నానికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలీ మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గూడెం శ్రీనివాసులు మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్ప పై జరిగిన అమానుష దాడిని మాల ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాము. రాజకీయ కక్షలతో లేదా వ్యక్తిగత ద్వేషంతో సంజీవరెడ్డి గౌడ మరియు బసవరాజప్ప గౌడలు పథకం ప్రకారం లింగప్ప పై భౌతిక దాడికి దిగి, తల పగలగొట్టి హత్య చేయడానికి ప్రయత్నించడం అత్యంత దుర్మార్గమైన చర్య.ఒక మాజీ ప్రజాప్రతినిధిపైనే ఇంత బహిరంగంగా దాడి జరగడం చూస్తుంటే, సామాన్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈ దాడి ప్రజాస్వామ్య విలువలకు మరియు సామాజిక సమతుల్యతకు గొడ్డలి పెట్టు వంటిది. అని అన్నారు:దాడికి పాల్పడిన నిందితులు సంజీవరెడ్డి గౌడ, బసవరాజప్ప గౌడలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, దీని వెనుక ఉన్న సూత్రధారులను కూడా వెలికితీయాలి.బాధితుడు లింగప్పకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించి, ఆయన కుటుంబానికి రక్షణ కల్పించాలి.పోలీస్ యంత్రాంగం మరియు ప్రభుత్వం తక్షణమే స్పందించి నిందితులను జైలుకు పంపాలని, లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాము ఈ కార్యక్రమంలో

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునెప్పజిల్లా ఉపాధ్యక్షుడు పాలెం వెంకటయ్య

డీలర్ శ్రీనివాసులు ఆర్గనైజేషన్ సెక్రెటరీ బండారు చంద్రశేఖర్

జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర కృష్ణ కృష్ణ మండల్ అధ్యక్షుడు అనిల్ కుమార్ కృష్ణ మండల్ ఉపాధ్యక్షుడు భీమేష్ కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ కుమార్



# ఆర్టిఐకు సమాధానం ఇవ్వని నారాయణపేట మున్సిపల్ అధికారులు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 28 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట పట్టణ కేంద్రంలోని హోటల్లో మున్సిపల్ అధికారులు 24బి10బి2025 నాడు అధికారులు నిర్వహించిన హోటల్లో తనిఖీల వివరాలు అందచేయాలని చెప్పి నారాయణపేట పట్టణానికి చెందిన శివకుమార్ యువకుడు ఆర్.టి.ఐ వేశారు, ఇప్పటిదాకా మున్సిపల్ అధికారులు ఎన్ని హోటళ్లకు నోటీసులు అందజేశారు అనే సమాచారాన్ని ఇవ్వాలని ఆర్టిఐ దానికి సమాధానం ఇవ్వాలని అర్జీదారుడు అడిగితే, నీకు మేము ఇవ్వము అవసరం లేదు అని చెప్పి ఎదురు సమాధానాలు చెప్పడమే కాదు, అసలు నీకేం నీకేం అవసరం అని చెప్పి ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రజల ప్రాణాలతో నిర్లక్ష్యం చేస్తున్న మున్సిపల్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు రిజిస్టర్ పోస్టు చేశారు, ఒకవేళ కలెక్టర్ స్పందించకపోతే ఆధారాలతో సహా కోర్టును ఆశ్రయించాల్సి ఉంటుందని అన్నారు, పట్టణ కేంద్రంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికే పట్టణంలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్న ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించాలని వారు కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28( ప్రజా జ్యోతి)**

నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండల్ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కోయిలకొండ మండలంలో 68 మంది లబ్ధిదారులకు ఒకే రోజు నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ఆదేశాల మేరకు శనివారం డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది.

# స్వామివారికి రథోత్సవ కార్యక్రమం

**గండీడ్ మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**

వెన్న చెడు గ్రామంలో బండమీది రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి రథోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయి, భక్తి గీతాలు, జై శ్రీరాం నినాదాలతో మార్మోగాయి.

ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని రథంపై ఊరేగించగా, భక్తులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ రథోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## మోమిన్ పూర్ పాఠశాలలో అసలు నిజాలు? అక్కడ ఏం జరిగింది? ఇద్దరు ఉపాధ్యాయుల వ్యక్తి గత గొడవల వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే దుస్థితి?

### పి వై ఎల్, పి డి ఎస్ యు విద్యార్థి యువజన సంఘాలు
### పి వై ఎల్రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్





నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంఘటన విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు , దానిని సాకుగా తీసుకొని విద్యార్థి నీ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించిన మరో ఉపాధ్యాయుడు, అసలు అక్కడ ఏం జరిగింది, సంఘటన మీద పరిశీలనకు వెళ్లిన విద్యార్థి యువజన సంఘాల పి వై ఎల్ , పి డి ఎస్ యు నాయకులు .ఎందుకు ఇంత పెద్ద సంఘటన ఈనెల తొమ్మిదో తేదీ న జరిగితే 15 రోజులు సంఘటన ఈనెల 25 తేదీన సోషల్ మీడియాలో గ్రూపుల్లో వైరల్ అయింది .కానీ అధికారులు ప్రజాప్రతినిధులు కానీ పూర్తిస్థాయిలో నిజా నిజాలు తెలుసుకొని ఎందుకు ఇద్దరి ఉపాధ్యాయుల మీద చర్యలు తీసుకోవడం లేదు దీని వెనుక ఉన్న కారణాలేంటి, దీనివల్ల ఎవరికి లాభం, ఎవరు లబ్ది పొందారు, వివరాల్లోకి వెళితే

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మోమిన్ పూర్ గ్రామం జిల్లా ఉన్నత పాఠశాలలో గత 15 రోజుల కిందట పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థిని ల్యాబ్ హాలో కి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు, మరి ఇది బయటికి ఎలా వచ్చింది, ప్రభుత్వ పాఠశాలలో విద్యాధికారుల అనుమతులు ప్రధాన ఉపాధ్యాయుల అనుమతులు లేకుండా సీసీ కెమెరాలు పెట్టొచ్చా, అక్కడ సీసీ కెమెరా పెట్టింది ఎవరు? సీసీ కెమెరా పెట్టమని చెప్పింది ఎవరు? దానిని ఆ విద్యార్థిని తల్లిదండ్రుల అనుమతులతో లేదా విద్యాధికారుల అనుమతుతో వీడియో బయటికి విడుదల చేశారా? లేక సాటి ఉపాధ్యాయుడి మీద కక్ష తోటి వీడియోను విడుదల చేశారా? ఈ కోణంలో విద్యాధికారులు పోలీసులు ఎందుకు విచారణ చేయడం లేదు? ప్రభుత్వ పాఠశాలలో సీక్రెట్ గా సిసి కెమెరాలు పెట్టొచ్చా ?. ఒకవేళ విద్యాధికారులు పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తే మరి సీసీ కెమెరా పెట్టి విద్యార్థిని వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించిన మరో ఉపాధ్యాయుడి మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు, గ్రామంలోనీ పాఠశాలలో విద్యార్థులతో యువకులతో మాట్లాడి సమాచారం తీసుకుంటే , ఆ ఇద్దరు ఉపాధ్యాయులు గొడవ పడినట్లుగా తెలిసింది, దాంతో ఎవరికి తెలియకుండా మరో ఉపాధ్యాయుడు సీక్రెట్ సీసీ కెమెరాలు అమర్చి వాటి వీడియోను తన ఫోన్ కు లింకుగా పెట్టుకున్నాడు, ఆ వీడియో, విద్యాధికారులకు కాకుండా విద్యార్థిని తల్లిదండ్రులకు కాకుండా, ఆ వీడియో సీసీ కెమెరా పెట్టిన ఉపాధ్యాయుడికి తెలియకుండా గ్రూపుల్లో సోషల్ మీడియాలో ఎలా స్ప్రెడ్ అయింది మరి ఎవరు లీక్ చేశారు, ? సీసీ కెమెరాలు పెట్టిన ఉపాధ్యాయుడు కూడా అక్కడి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి మాట తీరు కూడా సరిగ్గా ఉండేది కాదని విద్యార్థులు ఆ ఊరి యువకులు తెలియజేశారు , ఏది ఏమైనా ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చిన ఇద్దరూ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ ఉద్యోగం నుండి తొలగించి ఇద్దరికీ కఠిన శిక్షలు వేస్తే, ఇలాంటి నేరాలుకి పాల్పడుతున్న వారికి ఇది ఒక గుణపాఠం కావాలని ఆ ప్రాంత ప్రజలు యువకులు మేధావులు కోరుతున్నారు, ఈ సంఘటన 9 తేదీన జరిగితే ,దాదాపుగా 15 రోజులు అంటే 25 తేదీన సోషల్ మీడియా గ్రూపుల్లో బహిర్గతం అయ్యింది,, దాన్ని కప్పిపుంచడానికి ప్రయత్నాలు చేసినా మిగతా వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు, సీసీ కెమెరాలు ప్రభుత్వ పాఠశాలలో పెట్టొచ్చా ఈ సంఘటన అని చెప్పి స్థానిక ఎంఈఓ గారిని సంప్రదించగా ఎక్కడ అనుమతులు లేవని ఒకవేళ పెట్టాలనుకుంటే ఉన్నతాధికారుల అనుమతులతోనే పెట్టాలని అలా ఫోన్లకు లింకులు పెట్టరాదని ఈ విషయం తమ దృష్టికి పేపర్ల ప్రకటనలు ద్వారా వచ్చేవరకు తెలియదని అన్నారు, వచ్చిన వెంటనే విచారణ చేపట్టామని, దానికి సంబంధించిన రిపోర్ట్ జిల్లా ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు, కాబట్టి జిల్లా ఉన్నతాధి విద్యా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్, ప్రభుత్వం ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న ఉపాధ్యాయులను అనుమతులు లేకుండా సీసీ కెమెరాలు పెట్టడమే కాకుండా ఆ వీడియోను బహిర్గతం చేసిన ఉపాధ్యాయుడును కూడా కఠినంగా శిక్షించాలని పి వై ఎల్ పిడిఎస్యు సంఘాల నాయకులుడిమాండ్ చేస్తున్నారూ. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారులు ఈ సంఘటనకు సంబంధించిన నిందితులందరినీ పట్టుకొని పూర్తిస్థాయిలో నిజానిజాలు బయటికి తీసి అందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28( ప్రజా జ్యోతి)**

దేశవ్యాప్తంగా సమగ్రమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించాలనే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ొ×=) ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని, ఈ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్. ఐ.ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ మొదటి వారంలో మ్యాపింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యే అవకాశం ఉందన్నారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ చేపడతారని, గ్రామ పరిపాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ తొందరగా పూర్తయ్యేలా చూడాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వీలైనంత త్వరగా తమ ఏజెంట్లను నియమించు కోవాలన్నారు. ఒకరిద్దరు నాయకులు ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ పై అనుమానాలు వ్యక్తం చేయగా, వారి అనుమానాలను నివృత్తి చేయాలని కలెక్టర్ డిప్యూటీ తహసిల్దార్ ను ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సత్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, సలీం, వెంకట్రాం రెడ్డి, రాఘవ చౌదరి, కమురోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ లెవెల్ వర్క్ షాప్ కార్యనిర్వాహన కార్యక్రమం

**గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 28:**

మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య షేక్ కలందర్ భాష అధ్యక్షతన మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫండమెంటల్స్ ఆఫ్ నంబర్ థియరీ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ నేషనల్ లెవెల్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిసోర్స్ పర్సన్ గా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ హాజరయ్యారు. మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్తెమ్మ ఆధ్వర్యంలో మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ,కృష్ణా రాంభూపాల్, సీతారాంభూపాల్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు కళాశాల గణిత శాస్త్ర ఉపన్యాసకురాలు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ మరి ఏదైనా



గుర్తింపు కార్డులో చూసినట్లయితే మనకు అంకెలు తప్పనిసరిగా కనబడుతాయి కాబట్టి అంకెలు లేనిదే జీవితం లేదని గణితం శాస్త్ర ప్రాధాన్యతను తెలియజేసి గణితంపై పట్టు సాధించాలని తెలిపారు.గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే. సత్తన్న మాట్లాడుతూ..నేషనల్ వర్క్ షాప్ యొక్క లక్ష్యాలు అనువర్తిత ప్రాధాన్యతను గురించి వివరించి రీసెర్చ్ పర్సన్ జీవితం విద్య అభ్యాసం ఉద్యోగరంగం తదితర అంశాలను గురించి పరిచయం చేశారు.రిసార్ట్స్ పర్సన్ ప్రొఫెసర్ వి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రామానుజన్ స్క్వేర్స్, టాక్సీ నెంబర్స్ నెంబర్ థియరీలో భాగంగా పర్ఫెక్ట్ నంబర్స్ ప్రైమ్ నంబర్స్ హ్యాపీ నంబర్స్ ఫిగో నాకి నెంబర్స్ ఎరిస్తోటోనిస్ టాలెంట్ డ్రోమ్స్ నెంబర్స్ తదితర అంశాలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ వాటి యొక్క అనువర్తితాలు నిజ ప్రపంచంలో ఏ విధంగా వినియోగిస్తారు ఉదాహరణలతో విద్యార్థులకుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె చంద్రమోహన్,వి సురేందర్ రెడ్డి,రిటైర్డ్ లెక్చరర్ పి కృష్ణమూర్తి, ఎంహెచ్ నాగ భూషణం, కళాశాల సూపర్ టెంటెండెంట్ జి రమేష్ తదితర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ధన్వాడలో ముదిరాజ్ మహా సభ నూతన ఎన్నికల కమిటీ

**ధన్వాడ మార్చి 28(ప్రజా జ్యోతి)**

ధన్వాడ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో ముదిరాజ్ మహా సభ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహులు నాయుడు జిల్లా ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి పటేల్ శ్రీనివాస్ జిల్లా ముదిరాజ్ మహా సభ ఇంచార్జి సర్పంచ్ మొగులప్ప నాయకులు కావలి నరహరి మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది

ఈ ఎన్నికల్లో ధన్వాడ మండల ముదిరాజ్ మహా సభ అధ్యక్షుడిగా నీరటి నారాయణ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు టౌన్ అధ్యక్షుడిగా నేరటి శివకుమార్ ముదిరాజ్ ఉపాధ్యక్షుడిగా గుండ్లకుంట రాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా సంద బాల్ చందర్ ముదిరాజ్ కార్యదర్శిగా మూలింటి రామచంద్రయ్య ముదిరాజ్ ఎన్నికయ్యారు

అలాగే ధన్వాడ మండల యూత్ అధ్యక్షుడిగా అనీల్ ధన్వాడ మండల యూత్ ఉపాధ్యక్షుడిగా ఎం నర్సింహులు ముదిరాజ్ ఎన్నికయ్యారు



కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి చెందిన నాయకులు సభ్యులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

## –డీఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ : మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. శనివారం కల్వకుర్తి,తాడూర్,మండలాలోని జేపీ గుఐనపూర్లో ఎంపి డీకే అరుణమ్మ చొరవతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన.రుకుల పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలతాడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోని సదుపాయాలను,సీసీ కెమెరా వ్యవస్థను ఆయన పరిశీలించి విద్యార్థుల హాజరు శాతం,బందోబస్తు,తాగునీరు,ప్రథమ చికిత్స వసతి ఇతర విషయాలపై ఆరాతీసి విద్యార్థులకుఎలాంటి ఇబ్బందులు కలకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు.నేటిగణిత పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 60 పరీక్షా కేంద్రాల్లో 10,650 మంది



విద్యార్థులకు గాను 10,630 మంది విద్యార్థులు హాజరు కాగా 20 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.99.81 % హాజరు శాతం నమోదయిందని,ఆరుమంది ప్రైవేటు విద్యార్థులకు గాను విద్యార్థులు నేటి పరీక్షకు 6 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

# నూతన ఎస్సై రామన్ గౌడ్‌కు ఘన సన్మానం

## – రాష్ట్ర దళితరత్న అవార్డు గ్రహీత బచ్చలకూర స్వామి, అంబేద్కర్ యువజన సంఘం నాయకుల అభినందనలు

**చిన్నంబావి, మార్చి 28 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన ఎస్సై రామన్ గౌడ్‌ను రాష్ట్ర దళితరత్న అవార్డు గ్రహీత బచ్చలకూర స్వామి, అమ్మాయిపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్నంబావి మండల ప్రజలందరికీ సమాన న్యాయం అందించడంలో ఎస్సై ముందుండాలని, ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా న్యాయాన్ని అమలు చేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో చట్టబద్ధంగా లా అండ్ ఆర్డర్ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమసమాజ నిర్మాణంలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ చిన్నంబావి మండలాన్ని నేర రహిత



మండలంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకు ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మత విద్వేషాలు చోటుచేసుకోకుండా ప్రజలు ఐక్యంగా ఉండాలని సూచించారు. అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, దేవాలయాల వద్ద అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో బండారు స్వామి, బండారు నారాయణ, బండారు కవీందర్, బండారు దర్గయ్య పాల్గొన్నారు.

# జనగణన శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి: డీసీపీఓ రవీందర్

మహబూబ్‌నగర్, మార్చి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జనగణన హౌస్ లిస్టింగ్‌పై నిర్వహించిన శిక్షణను సద్వినియోగం చేసుకుని మండల స్థాయిలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు ఫీల్డ్ ట్రైనర్లు సమగ్రంగా శిక్షణ ఇవ్వాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె. రవీందర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్.ఐ.సి కాన్ఫరెన్స్ హాల్‌లో ఫీల్డ్ ట్రైనర్లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జనగణనలో హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ విధానం, టెక్నికల్ అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్ పాల్గొని ఫీల్డ్ ట్రైనర్లకు వివరాలు అందించారు.




# చిన్నంబావి మండల నూతన ఎస్సై రామన్ గౌడ్‌కు బీఆర్ఎస్ నాయకుల సన్మానం



**చిన్నంబావి, మార్చి 28 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై రామన్ గౌడ్‌ను కొప్పునూరు గ్రామ బీఆర్ఎస్ నాయకులు శనివారం సన్మానించారు. శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మండల ప్రజలకు పక్షపాతం లేకుండా సమాన న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ మండలాన్ని నేరరహితంగా తీర్చిదిద్దడం లక్ష్యమని, ప్రజల సహకారం అవసరమని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద ఘటనలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నంది రాజేశ్వర్ రెడ్డి, ఆనంద్ యాదవ్, వడ్డెమాన్ రామకృష్ణుడు, అగ్గనగారి వెంకట్రామారెడ్డి, తగరం కురుమయ్య, కత్తి నారాయణ, వకీల్ బాలకిష్టయ్య, నాగరాజు, ఉగ్ర నరసింహ, పోలమోని కురుమూర్తి, బడికల బాబు యాదవ్ పాల్గొన్నారు. అలాగే వెల్టూరు గ్రామానికి చెందిన నాయకుడు పూసలపాటి నాగ మద్దిలేటి, హాజరయ్యారు.

# ఐనపూర్లో ఎంపి డీకే అరుణమ్మ చొరవతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన.



**కృష్ణ:(ప్రజా జ్యోతి) మార్చ్ 28/2026/**

సర్పంచ్.. శరణయ్య స్వామి, బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప క్రిష్ణ, మండలం ఐనపూర్ గ్రామానికి ఇంటిల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారు ప్రతేక చొరవ తీసుకొని ఎదీ+ =ూవీజీ× నిధుల ద్వారా మంజూరు చేయించిన 5 లక్షల రూపాయలు గాను 120 మీటర్ల సీసీ రోడ్డు ను కొత్త కలనిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప గారు గ్రామాలల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనికి కేంద్ర ప్రభుత్వం నిధులు వస్తున్నాయని పార్లమెంట్ సభ్యురాలు గా డీకే అరుణమ్మ మహబూబ్నగర్ గుడెబాల్లూరు 4 లైన్ల రోడ్డు నిధులు, క్రిష్ణ రైల్వేస్టేషన్ ఆధునికరణకు ప్రతేక నిధులు మరియు పలు రైళ్ళ నిలుపుదలకు చేసిన కృషి ద్వారా మండల అభివృద్ధి కీ కట్టుబడి ఉన్నారన్నారు. కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, బీజేపీ యువ నాయకులు సంజీవ్ రెడ్డి గౌడ,మాజీ ఉపసర్పంచ్ నరి?స్మారెడ్డి గౌడ,మాజీ సర్పంచ్ అన్నమ్మ లింగప్ప వెంకటేశ్వర్ రెడ్డి, గుడెబల్లూరు బస్వరాజ్, బూత్ అధ్యక్షులు మంజునాథ్ స్వామి, ఆర్ శరణు, చిన్న పాపిరెడ్డి, కాకి బస్సప్ప, గుండప్ప,తదితరులు పాల్గొన్నారు.